మంత్రి సమక్షంలో ఎంపీటీసీల నిరసన

పంచాయతీరాజ్ సమ్మేళనంలో ఘటన * పల్లె ప్రగతి కార్యక్రమంలో తమనూ భాగస్వాములను చేయాలని డిమాండ్
ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారంటూ ఆరోపణ * ప్రభుత్వ విప్ హామీతో నిరసనను విరమించిన ఎంపీటీసీలు

నాగర్‌కర్నూల్, ? ప్రభుత్వం ప్ భాగస్వాములను చేయాలని, ప్రజలతో ఎన్నుకున్న ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని పలువురు ఎంపీటీసీలు ఆందోళన వ్యక్తం చేస్తూ పంచాయతీరాజ్ సమ్మేళనం వేదిక ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఆదివారం పాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి పంచాయతీ రాజ్ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పద్మావతి, జిల్లా కలక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సూచనల మేరకు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు వేదికపై ఒక్కొక్కరు వచ్చి ప్రసంగిస్తున్న సమయంలో కొంతమంది ఎంపీటీసీలు ఒక్కసారిగా వేదికముందుకు వచ్చి బైఠాయించి ఎంపీటీసీలకు బాధ్యతలు, హక్కులు కల్పించాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు శివుపతిరెడ్డి మాట్లాడుతూ పార్టీ గుర్తుపై రెండు, మూడు గ్రామాలకు కలిపి ఎంపీటీసీగా గెలిచాము, కాని తగిన గుర్తింపు మాత్రం ఇవ్వడం లేదని ఆదివార వ్యక్తం చేశారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొనాలనే ఆశక్తి ఉన్నప్పటికీ సర్పంచ్‌లు గాని, అధికారులు గాని సమాచారం కూడా ఇవ్వడంలేదని, తమకు కూడా కొన్ని బాధ్యతలు అప్పగిస్తే అభివృద్ధి పనులలో భాగస్వాములం అవుతామంటూ పలు డిమాండ్లు చేశారు

పాలెంలో జరిగిన పంచాయతీరాజ్ సమ్మేళనంలో నిరసన తెలుపుతున్న ఎంపీటీసీలు

నిరసన తెలుపుతున్న ఎంపీటీసీలతో అప్పంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఎంపీటీసీల సమస్యలను మంత్రితో పాటు తోటే ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకొనివోతామని, వారు అడిగే డిమాండ్లలో న్యాయం ఉంటని, కాని ఇది సరైన వేదిక కాదని, ఈవిధంగా నిరసన తెలిపితే దేనిని మాడా సాధించలేమని, ఏదైన చెప్పదల్చుకుంటే ప్రసంగం ద్వారా తెలియచేయాలని సూచించడంతో ఎంపీటీసీలు నిరసన విరమించారు. ఇది ఇలా ఉండగా మంత్రి నిరంజన్‌రెడ్డి తన ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గత 10 ఏళ్ల నుంచి ఎంపీటీసీల తరపున తాను కూడా పోరాడానని, ఎంపీటీసీల డిమాండ్లపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి చర్చిస్తానని హామీ ఇచ్చారు

సర్పంచ్‌లు చేపట్టే కార్యక్రమంలో ఎంపీటీసీలను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు.

భువనగిరి ఖిల్లాపై ప్రేమజంట ఆత్మహత్యా యత్నం

ఆత్మహత్యా యత్నం చేసిన ప్రేమజంటకు ప్రాథమిక వైద్యసేవలందిస్తున్న వైద్యసిబ్బంది

భువనగిరి, ఫిబ్రవరి 23: పూర్తిగా మైనార్టీ తీరని ప్రేమజంట భువనగిరి ఖిల్లాపై ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరు గ్రామానికి చెందిన రోడ్డూరి నవీన్ (19) ఆదే మండలంలోని దేవరసేని గ్రామానికి చెందిన స్వాతి (17) ఒకరిని ఒకరు ప్రేమించుకున్న విషయం తెలుసుకున్న పెద్దలు వివాహం చేసుకునేందుకు 22న శనివారం ఇంటినుంచి పారిపోయారు. తమ విహారానికి ఇరువురి తల్లితండ్రులు అనుమతించరన్న అనుమానంతో ఆదివారం భువనగిరి ఖిల్లాపైకి చేరుకుని నెయిల్ పాలిష్‌లో కలిపి త్రాగణాన్ని తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఈవిషయాన్ని భువనగిరిలో నివసిస్తూంటున్న తన స్నేహితునికి నవీన్ ఫోన్ చేసి సమాచారం తెలిపారు. ఈ మేరకు సమాచారం తెల

ెంటనే స్పందించిన పోలీసులు భువనగిరి ఖిల్లాపైకి చేరుకుని ప్రేమజంటను వైద్యచికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చేర్చి ప్రాథమిక వైద్యచికిత్సలు అందజేశారు. వారిరువురిని అత్యవసర వైద్యచికిత్సల నిమిత్తం సికింద్రాబాద్ గాంధి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు భువనగిరి పట్టణ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

బాలికపై.. ఇద్దరు బాలుర అత్యాచారం

నిందితులపై పోక్సో, నిర్భయ కేసు నమోదు

గుడిహత్నూర్, ఫిబ్రవరి 23: ఓ బాలికపై ఇద్దరు మైనర్ బాలురు సామూహిక అత్యాచారం చేసిన దారుణ సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గుడిహత్నూర్ మండలంలోని పద్దర కాలనీకి చెందిన 14 ఏళ్ళ బాలిక బహిర్భూమికని శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుండి ఊరి బయటకు వెళ్ళగా కాపుకాసి ఉన్న ఇద్దరు మైనర్లు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన జిల్లాలో అలజడి రేపింది. ఇన్స్పెడ్ సీవ శ్రీనివాస్, గుడిహత్నూర్ ఎస్సై కొక్కుల రోహిణి తెలిపిన వివరాల ప్రకారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పడిరకాలనీకి చెందిన ఓ బాలిక బహిర్భూమిక్కి వళ్ళగా ఆక్కడి దారి వద్ద కాపుకాస్తున్న ఇద్దరు బాలురు ఆమెను చెంబడించి పక్కన ఉన్న పొలంలోకి ఈడుకుపెళ్ళి అత్యాచారానికి ఒడిగట్టారు. దీంతో బాలిక తనకు జరిగిన ఆమాయిత్యాన్ని ఎదుగూ కుటుంబ సభ్యులకు వివరించడంతో వారు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానిక ఎస్సై రోహిణి అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. వారిపై పోక్సో, నిర్భయ చట్టాల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు దర్యాప్తును ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటేశ్వర్లు అధ్యర్యంలో చేపట్టారు. జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం డీఎస్పీ అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేశామని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

నిండుకుండలా సరస్వతీ బ్యారేజీ

మహదేవ్‌పూర్, ఫిబ్రవరి 23: జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగా నిర్మించిన సరస్వతీ బ్యారేజీ (అన్నారం) నిండుకుండను తలపిస్తోంది. 10.87 పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 10.17 టీఎంసీల నీటి నిల్వ ఉంది. బ్యారేజీలోకి ఇన్‌ఫ్లో 21వేల క్యూసెక్కుల నీరు రాగా టౌట్ ఫ్లో 18వేల క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మేడిగడ్డ (లక్ష్మీ బ్యారేజీ)లో 16.17 టీఎంసీల నీటి నిల్వకు ప్రస్తుతం 9.635 టీఎంసీల నీటి నిల్వ ఉందని ఇన్ చమబాలాధ్రి తెలిపారు. బ్యారేజీలోకి ఇన్‌ఫ్లో 2 వేల క్యూసెక్కులు రాగా టౌట్ ఫ్లో 23,100 ఉందని అధికారులు తెలిపారు. లక్ష్మీ పంపుహౌస్ 11 మోటార్ల నుంచి సరస్వతీ బ్యారేజీ నుంచి నీటిని తరలిస్తున్నారు

ఇంజనీరింగ్ విద్యార్థుల సందర్శన

జిల్లాలోని మహదేవ్‌పూర్ మండలంలో నిర్మించిన సరస్వతీ బ్యారేజీని మెదల్ జిల్లా గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఆదివారం సందర్శించారు. బ్యారేజీ ఎతుతూ యాకయ్య వారికి ప్రాజక్టు గురించి వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు పలువురు సందర్శించిన వారిలో ఉన్నారు.

నిండుకుండలా కనిపిస్తున్న సరస్వతీ బ్యారేజీ

నీటిలో పడి మృతి చెందిన బాలుడి వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బాలుడు ఆదిత్య (ఫైల్‌ఫొటో)

బకెట్లో పడి బాలుడు మృతి

కుబీర్, ?

. చిన్న కుమారుడైన ఆదిత్య వంటగదిలో పక్కనే ఉన్న బాత్ రూం వద్ద నీటితో నిండి ఉన్న బకెట్ వద్ద ఆడుకుంటున్నాడు. కుటుంబ సభ్యులు లోపల ఇంట్లో ఉండగా ఆదిత్య వద్ద ఉన్న రెండు రూపాయల నాణెం నీటిలోకి జారిపడింది. నాణెం తీసే ప్రయత్నంలో తలకిందులుగా బకెట్లో పడ్డాడు.

దీంతో ఊపిరి ఆడలేదు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఫైంసా ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ జరిగిన సంఘటనకు గ్రామస్థులు జర్జింపుకోలేకపోతున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆర్తనాదాలు మిన్నంటాయి.

'మిషన్ భగీరథ'కు తూట్లు

బోధన్‌లో ఎనిమిది నెలల క్రితం అర్ధాంతరంగా ఆగిన పనులు * వృథాగా పడిఉన్న వాటర్ పైపులు..సామగ్రి

బోధన్‌లోని వాటర్‌వర్క్స్ కార్యాలయం వద్ద వృథాగా పడిఉన్న తాగునీటి పైప్‌లైన్లు, అర్ధాంతరంగా నిలిచిన సంప్ , వాటర్ ట్యాంకు నిర్మాణాలు

బోధన్, ఫిబ్రవరి 23: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికీ స్వచ్ఛ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథకు ఆదిలోనే హంసపాదు ఎదురయ్యింది. అధికారుల పర్యవేక్షణ లోపమో లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో తెలియదు కాని ప్రజలకు మాత్రం కూలాయిల గీళ్ళు బంగారమయ్యాయి. వేసవి కాలం ముంచుకు వస్తుండటంతో ఎక్కడ దాహార్తి సమస్యతో వెళ్లదీయాల్సి వస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నల్లా కనెక్షన్‌లు ఎప్పుడు వస్తాయోనని మరికొందరు ప్రజలు నిలువెల్లా వణిరి పూస్తున్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ కేంద్రంలో నిలిచిపోయిన మిషన్ భగీరథ పనులు సర్మారుకు అప్రతిష్ఠను తెచ్చిపెడుతున్నాయి. స్థానిక ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నూతన పైప్‌లైన్‌ల నిర్మాణానికి గత ఏడాది క్రితమే శ్రీకారం చుట్టింది. అన్ని కాలనీలలో పైప్‌లైన్‌లు వేసి ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్‌లు ఇచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో ఈ పనులు మొదలు పెట్టారు. మున్సిపల్ పరిధిలోని 35 వార్డులలో కొత్తగా పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం వార్డు కౌన్సిలర్ల సహాయంతో అధికారులు అంచనాలు రూపొందించి పనులకు టెండర్లు కూడా నిర్వహించారు. అన్ని వార్డులలో పైప్‌లైన్‌ల లీంపులతో పాటు పట్టణ ప్రజల సౌమర్యానికి ఆటంకంగా మరో రెండు వాటర్ ట్యాంకులు, ఒక వాటర్ సంప్ నిర్మాణాలు చేపట్టారు రాకాసిపేట్‌లోని వాటర్ వర్క్స్‌లో ఒక సంప్‌ను, ఒక వాటర్ ట్యాంకును, ఆర్సీసీ కాలనీలో మరో వాటర్ ట్యాంకు నిర్మాణాలు చేపట్టారు. ఈ పనులు మొదట్లో చకచకా సాగినా గత ఆరు మాసాల నుండి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ట్యాంకుల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడమే కాకుండా మిషన్ భగీరథకు సంబంధించిన లక్షలాది రూపాయల విలువ చేసే పైపులు, ఇతర సామాగ్రి వాటర్‌వర్క్స్‌లో వృథాగా పడిపోయి ఉన్నాయి. ఈ విలువైన సామగ్రిని సంరక్షించే వారు కూడా కనిపించకుండాపోయారు. ఆరు మాసాల క్రితం నుండి పనులు నిలిచిపోయినా అధికారులు పీటప్ ఇప్పటి వరకు ఎటువంటి దృష్టి సారించక పోవడం గమనార్హం. మిషన్ భగీరథ పలాలు ఎప్పుడు వస్తాయోనని బోధన్ పట్టణ ప్రజలు పథకం ప్రారంభం నాటి నుండి ఎదిరి చూస్తున్నారు. కాని ఇక్కడ నిలిచిపోయిన పనులను పునరుద్ధరించేందుకు మాత్రం ఉన్నత స్థాయిలో ఎక్కడా ప్రయత్నాలు జరిగిన దాఖలాలు కనిపించక పోవడం పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ పలాలు ఇప్పటి వరకు అందలేక పోయాయి. ప్రస్తుతం అనేక కాలనీలలో ప్రజలు మున్సిపల్ కుళాయిల కనెక్షన్‌లు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తి కాక పోవడం వలన ప్రజలు ఇళ్లలోకి కనెక్షన్‌లు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. కుళ్ళన్‌లు తీసుకోవాలన్నా ఇందుకు ఒక్కో ఇంటికి పైప్‌లైన్‌లు వేసుకోవాలంటే పదివేలు వేల నుంచి ఇరవై రూపాయల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఆందువలన అనేక కాలనీల ప్రజలు కూలాయి కనెక్షన్‌లకు దూరంగా ఉంటున్నారు. మొన్నటి వరకు బోధన్ మున్సిపల్ కేవలం 35 వార్డులలో కూడుకుని ఉండేది. ఇటీవల జరిగిన బల్దియా ఎన్నికలకు ముందు ఈ మున్సిపాలిటీలో నాలుగు గ్రామాలను కలిపుకుని పలన వార్డుల సంఖ్య 38కి చేరుకుంది. ఇందులో అనేక కొత్త కాలనీలలో పైప్‌లైన్‌ల సమస్యల తీవ్రంగా ఉంది. నూతనంగా ఇళ్ల నిర్మాణం జరుగడం, కాలనీలు కొత్తగా ఏర్పడుటం వలన ఇక్కడ తాగునీటి పైప్‌లైన్‌లు చేత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. ఇక్కడ కూడా మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల ఏర్పాటుకు సర్వే పూర్తయినా ఇప్పటి వరకు ఎక్కడా పైప్‌లైన్‌లు వేయలేక పోయారు వాల్‌వర్క్స్, ఆర్సీసీ కాలనీలో చేపట్టిన వాటర్ ట్యాంకులు, సంప్‌ల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడం వలన వాటిని మాసి ప్రజలు సైతం విస్మరిస్తూ పోతున్నారు. ఈ పనుల నిషయమై మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే ఈ పథకతో తమకేమి సంబంధం లేదని, కాంట్రాక్టర్‌కు బకాయిలు రానందున పనులు నిలిపివేసినట్లు సమాచారం ఉందని పెర్కొంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఈ తాగునీటి పనులు నెలల తరబడి నిలిచిపోయినా ఉన్నత స్థాయిలో కదలిక పోవడం ప్రతీ ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు మిషన్ భగీరథ పథకం విషయంలో ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖా మంత్రి సీరియస్‌గా వ్యవహరిస్తుంటే బోధన్ మున్సిపాలిటీ పరిధిలో పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడం శోచనీయం. గ్రామాలలో ఈ పనులు చకచకా సాగేలా చర్యలు తీసుకుంటున్న ఉన్నతాధికారులు పట్టణ కేంద్రంలో జరగే పనుల గురించి తమకేమి పట్టనట్లు వ్యవహరించడం అనేక విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ మిషన్ భగీరథ పనులు ముందుకు సాగేలా తగిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉద్యోగుల కృషితోనే పథకాలు విజయవంతం

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 23 : ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేసినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి సమాజంలో మార్పులు వచ్చి పురోభివృద్ధి సాధ్యమౌతుందని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారంనాగర్‌కర్నూల్ జిల్లా జిజీనేపల్లి మండలంలోని పాలెంలో జరిగిన పల్లె పట్టణ ప్రగతి ప్రజాప్రతినిధుల సమ్మేళనం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రతినిధాదికన సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగుతూ దేశంలోనే అభివృద్ధిలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని గుర్తించే పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రభుత్వం పటిష్టంగా చేపట్టిందన్నారు. కొత్త మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాల ద్వారా ప్రజాప్రతినిధులకు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అప్పగించిన గురుతర బాధ్యతలను నేరవేర్చడానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. నిధులు విడుదల చేయడం గొప్పకాదని ఆచి సద్వినియోగం అవుతున్నాయనేదే ముఖ్యమని ఆదిశగా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్నదని అన్నారు. సమాజంలో మార్పుతేచ్చే ప్రతి పని చేసుకే క్షేత్రస్థాయిలో ఉద్యోగుల కృషి దాగి ఉందని వారి పనితనం వల్లనే ప్రభుత్వ పథకాలు విజయవంతం అయ్యాయని తెలిపారు. ప్రజలకు ఏ పనులు అవసరమో క్షేత్రస్థాయిలో గుర్తించి నెరవేర్చినప్పుడే ప్రజాప్రతినిధులను ప్రజలు గుర్తించుకుంటారని తెలిపారు. తొలి విడత పల్లెప్రగతిలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. గ్రామాల అభివృద్ధిని ఆదర్శంగా తీసుకొని తమ గ్రామాలను కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి పోటీపడి పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి నైక్ రాలెగాన్ విజయగాథలు దేశానికే దిక్సూచి అయ్యాయని మంత్రి అన్నారు. సీఎం కేసీ ఆర్ 25 సంవత్సరాల క్రితమే సిద్ధిపేటకు తాగునీరు తీసుకొని వచ్చారని ఆ ఫలితాలఫలమే నేటి మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు అన్నారు. ఎంపీ రాములు, జడ్పీ చైర్‌పర్సన్ పద్మావతమ్మ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్, అదనపు కలెక్టర్ మనూచౌదరి, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కెఎస్‌కె మహానది పవర్ కంపెని లిమిటెడ్
(కార్పొరేట్ ఏవాల పరిష్కార ప్రతిపాదన క్రింద)
ఆసక్తి వ్యక్తీకరణను దాఖలు చేయడం కొరకు టైమ్‌లైన్ పొడిగింపు

2016, ఇన్‌సాల్వెన్సి మరియు బ్యాంకరుప్టసీ కోడ్‌లోని అధికరణ 25(2)(హెచ్)లోని ప్రావిజన్ల ప్రకారం 8 జనవరి, 2020న "ద ఎకనామిక్ టైమ్స్" మరియు ఇతర స్థానిక వార్తాపత్రికల్లో ("KSKMPCL") యొక్క విషయంలో తీర్మానపు హామీలు దాఖలు చేయుటకు కార్గరు తీర్మానం దరఖాస్తుదారుల నుండి "ఆసక్తి తెలియజేయుటకు" (ఇఒఐ) ఆహ్వానించుటకు ప్రకటన మరియు 23 ఫిబ్రవరి వరకు ఇఒఐ దాఖలు చేసే తేదీని పెంచుటకు ప్రకటన 24 జనవరి, 2020న ప్రచురించబడింది.

భవిష్యత్ రిజల్యూషన్ దరఖాస్తుదారులు కెఎస్‌కెఎంపిసిఎల్‌కు సంబంధించిన ఈఒఐలను దరఖాస్తు చేయడానికి చివరి తేదీని **15 మార్చి, 2020కి భారత కాలమాన ప్రకారం సా.గం.6.00** లకు పొడిగించబడినవని.

ఆమోదించిన ఫారం జ మరియు ఈఒఐ ప్రక్రియ డాక్యుమెంట్ ఫారంలను కంపెని వెబ్‌సైట్ [http://ksk.co.in/kmpcl]లో అప్‌లోడ్ చేయడం జరిగింది. అదేవిధంగా అప్‌లోడ్ చేసిన ఫారం-జని ఐబిబిఐ వెబ్‌సైట్ [https://ibbi.gov.in/resolution-plans]లో ప్రచురించడం జరుగుతుంది.

తదువరి సమాచారం లేదా ఇతరత్రా నిర్ధారణల కొనం త్రింది వెబ్‌సైట్ ద్వారా దయచేసి వ్రాసి పంపవలెను ip.mk.ksk@in.pwc.com

కెఎస్‌కె మహానది పవర్ కంపెని లిమిటెడ్ యొక్క (ప.) కార్పొరేట్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేదీ: 24.02.2020 **Reg. No. IBBI/IPA-001/IP-P00033/2016-2017/10086**
స్థలం: హైదరాబాద్ డి-2ఎ, నన్న వల్లి సి.జి.హౌస్.ఎస్., డ్వారక, సెక్టార్ 12, న్యూఢిల్లి-110078

MAHADHAN **NOTICE**

In order to make the Indian Farmers internationally competitive, Smartchem Technologies Limited., brings to you the following 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

Name of Fertiliser	Total N (%)	Total P_2O_5 (%)	Total K_2O (%)
100% WSF 9:27:18	9	27	18
100% WSF 15:25:10	15	25	10
100% WSF 0:44:29	0	44	29
100% WSF 15:28:6	15	28	6
100% WSF 6:34:17	6	34	17
100% WSF 6:0:37	6	0	37
100% WSF 17:14:9	17	14	9

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 1 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Imported & Marketed by
SMARTCHEM TECHNOLOGIES LIMITED
Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036. www.mahadhan.co.in